



జ్ఞాన యోగం


విచారణ

స్వయం జ్యోతి









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050016174

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

౦ ఓం ౦

౦ ౧ ౦

స్వయంజ్యోతి.

మొక్కపాటి అచ్చమ్మ
విరచితము.

రామినేని రాజయ్యచే
ప్రకటితము.
బ్రాహ్మణకోడూరు.

తెనాలి పాప్యులర్ ముద్రాక్షరశాలయందు
ముద్రితము.

ఓం.

౦ ౧ ౦

స్వయం జ్యోతి

శ్రీ సద్గురు మహారాజుకు జై.

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం ।
ద్వంద్వాతీతం గగన సదృశం తత్త్వమస్యాది లక్ష్యం ।
ఏకం నిత్యం విమల మచలం సర్వధీ సాక్షిభూతం ।
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి ।

యస్యాంతర్నాదిమధ్యం నహికరచరణం నామగోత్రం నసూత్రం ।
నోజాతిర్నైవవర్ణో న భవతి పురుషో న నపుంసో న చ స్త్రీ ।
నాకారం నోవికారం న జనన మరణం నాస్తిపుణ్యం నపాపం ।
నోతత్త్వం తత్త్వమేకం సహజసమరసం సద్గురుం తం నమామి ॥

1. మహామాయా కథ.

కలవచ్చింది. ఆకలలో తల్లి, తండ్రి, ఒక కొడుకు ముగ్గురు కుమార్తెలు వచ్చిరి. చిన్న కొమార్తెయన్న తండ్రికి బహుప్రేమ. స్కూలుకు పంపినాడు. మొదలు అయ్యగారిని చూస్తేనే నాకు భయం. ఎంతో భక్తితో వెళ్ళుదానను. నాలుగుతరగతులు చదివినాను. ఒకనాడు భారతము చదివినాను. అప్పటికి పన్నెండు సంవత్సరములున్నవి. సాయంకాలము మైట చల్లగాలికి పండుకున్నాను. ఆకసమునకు చూచితిని. బహు నిర్మలముగానున్నది. నక్షత్రములు కనబడుచుండెను.

అప్పుడొక యూహతోచినది. క్రిందభూమి, పైన ఆకసము చూచుసరికి భారతముగుర్తువచ్చినది. ఈలోకములకల్ల త్రిమూర్తులుగదా ఆధారము. ఈముగ్గురు ఒక్కరివల్ల తోచిరిగదా! ఒక్కడు ముగ్గురిని యెందుకు చెయ్యవలె. ఈముగ్గురులోకములెందుకు జెయ్యవలె. లోకములో అవస్థలేమి. చావటమేమి. పుట్టుటయేమి. ఇది అంతా యెందుకు. ఈ మర్మము యెట్లా తెలుస్తుంది. అని ఒక అరగంటసేపు తర్కించుకొంటిని. అంతా వూహా యెటో మాయమైపోయె.

పదహారు సంవత్సరములకు ఒక్కకుమారరత్నం వెంకటరత్నం కనబడెను కనబడిన పదినెలలకు అహంకారముచే అలంకరించుకొన్న అలంకారము అహంకారముచేతనే తీసివేయబడెను. తర్వాత యెనిమిది నెలలకు నాప్రేమాస్పదమైన తండ్రి యీ కలనుండి మేలుకొనెను. అలంకారముకన్న తండ్రి బాధయే యెక్కువయ్యెను. తండ్రికన్నను అలంకారమన్న యెందుకు తక్కువప్రేమ అని ప్రశ్నరావచ్చును. భక్తిశ్రద్ధ లేక కాదు. ప్రపంచమన్న, కామరాగాదులన్న బహువిరక్తి కాబట్టి కల వున్నన్నాళ్లు వుండవలసినదానియందు బాధతగ్గినది. నాతండ్రియన్న ఒక్క నిముషమైన నేను కనబడినప్పటినుంచి నాక్షేమముకొఱకై ప్రయత్నించాడు. ఆప్రేమను యిన్ని విధములని చెప్పవలసికాదు. కనుకనే చింతయెక్కువ. ఇరువది మూడు సంవత్సరములు వచ్చుసరికి మఱువలేదు. తర్వాత ఒక మార్పు కలిగినది.

లోకమంతా అనేకరకములుగా భక్తిజేయుచున్నారే, కలలో నేను తెలివి వచ్చినది మొదలు భగవంతుని భక్తిజేయుచుంటిని, భక్తికి తోడుగా కష్టమెక్కువైనది. అయినను కష్టసుఖములు శాశ్వతములుకావు. భక్తియే శ్రేష్ఠము గనుక ఆ భక్తిలో యేకాంతభక్తి ముఖ్యమని నిశ్చయించుకొంటిని. భగవంతుడావువెంబడి దూడలాగు భక్తులవెంట దిరుగునని నమ్మియుంటిని. అదియునుగాక నీవే గురు రూపముగా దర్శనమిచ్చి కృతార్థురాలను జేయుమని కోరితిని. కోరిక యేమనగా " నా తత్వము తెలియనిది జనన మరణ ప్రవాహము దాటలేరు " అని యున్ని గ్రంథములు చెప్పుచున్నవి. కాబట్టి నీతత్వమనగా నేమో నీవేవచ్చి తెలుపవలశినదే గాని నేను దేవులాడలేను. అని ప్రార్థించుకొనుచుయుంటిని. ఉండగా లోకములో వాడుక పుత్రునివల్ల సద్గతి దొరకునన్న వాక్యము నాయందు నమ్మికమైనది. కుమారరత్నము వొకటరత్నము మూలంగానే నాయిష్టవేల్పు దర్శనమైనది. భగవంతునికి రూపము లేదందురేమో! మొదలు సాకారముగా కనుబడి తరువాత తాను తన భక్తులుఅంతా ఒకరూపమే అగుదురు. కాబట్టి మునుపు లీలగా అట్లు కనుపించును. అట్లా లీలగా కనుపించి భక్తురాలు అనుగ్రహమునుపే చెప్పనారంభించెను. ఎందువల్లననుకొందురేమో! ఆభక్తి యట్లా చేసినది,

ఏమని చెప్పెనంటే! నేను స్త్రీస్వభావంగా అజ్ఞానదశలో నున్నానని; నీవు స్త్రీవిగావు పురుషుడవుగావు, బుద్ధిగావు, చిత్తముగావు, అహంకారముగావు, పిపీలికాది బ్రహ్మ

పర్యంతము కళకళలాడుచు అణుస్వరూపముగా యున్నావు. నీకు విడిగా జగత్తులేదు. జగత్తుకు విడిగా నీవు లేవు. — " నేను స్త్రీనిగాను. పురుషుడనుగాను. రూపముగాను. రసముగాను. బుద్ధిగాను. చిత్తంగాను. అహంకారముగాను. నేను సచ్చిదానంద స్వరూపిణిని. " అని కొంచెముసేపు అనుకొని హాయిగా యుండుమని, వానియర్థములు తెలియునట్లు చెప్పి దీవించి అంతర్ధాన మయ్యెను. ముందు సంతోషము వెనుక దుఃఖము అన్నట్లుగా ముందు అది యిది నన్నలము కొనెను.

కొంతవరకు తెలివి దెచ్చుకొని మెల్లగా సంచారము జేయ నారంభించితిని. రామలక్ష్మ[illegible] యిద్దరన్నదమ్ముల దర్శనము జేసితిని. వారు నామాటలువిని మాకన్న నీవే మిగులుగా వున్నావు. అయినప్పటికి గురువులేని విద్య కూడదు. దాసుగారంటి గురువు అయితే కడతేరుతావని చెప్పిరి. నాకేమో యిష్టములేదు. వారికి తెలియదనికాదు. ప్రత్యక్షమయిన భగవంతుడుండగా నేనెక్కడో భగవంతు డున్నాడని యెందుకు బోవలెనని సమ్మతింపక పోతిని. ఇంకా కొందఱు యిట్లాగే నీవు తెలివిగలదానవు. నీకు యీస్వాముల వారయితే దబ్బున అందుకుంటావు. కాలము వ్యర్థముగా పోనివ్వకుమని చెప్పిరి. వీరందరు మంచి మహనీయులేగాని మనసెక్కడ నున్నది? ప్రత్యక్షభగవంతునియందు లీనమై తరంగ తరంగాలుగా తలంచుకొని వుప్పొంగుచున్నది. ఎందువల్లనంటే యీ మహనీయులంతా వారి దగ్గఱకుబోయి ప్రార్థనచేస్తే ముఖము చూచేది కష్టము కాబట్టి. నామహనీయులు అట్టి

వారు గారు. దేహములేనట్టివారు. ప్రపంచమనగా కలగా వున్నట్లుగా లేనట్లుగా చూచుకొనేవారు. కనుక ముందుకు వెళ్ళి కాళ్ళు గడిగి శిరమున నీళ్లు జల్లుకొని పూజ నమస్కారములు చెయ్యకుండానే నిజబోధను "నీవు, గ్రహించే జ్ఞానమని, అది మనోతీతమని. అవస్థాత్రయసాక్షియని, అన్నిజీవరాసులలో యేకరూపానుభవముతో నున్నది" అని చెప్పి అదృశ్యులైరి. అదిమొదలు సర్వాత్మభావనతో ప్రపంచమంతా నిండియున్నట్టి యనుభవముగా అదే ధ్యానములో నిమగ్నమై పోతిని.

ఇట్లుండగా హఠాత్తుగా మళ్ళీ దర్శనమైనది. గ్రుడ్డివానికి కన్నులు వచ్చినట్లుగా, పేదరాలికి ధనమువచ్చినట్లుగా, ఒకటని యేమి చెప్పేది? మితిమీరిన ఆనందములో నోలలాడితిని. ఆస్థితిలోనైన బాహ్యభక్తి జెయ్యనేరకపోతిని. భక్తి జెయ్యడ మెట్టిదో యెఱుగనైతిని. పరమార్థచింత తప్ప భక్తి చేయుటే తెలియదాయె. అప్పుడు తానే భక్తివిషయమై బోధించెను ఇంకా యేవిషయము తెలియదోయని యతిప్రేమతో ప్రతి విషయము బోధించెను. కానినాకు యేది తలకెక్కలేదు. మనస్సులేకున్న లోకాలు మాయమగును. అని ఒకమహా మంత్రము చెప్పిరి. తనతాతగారు భాగవతుల కృష్ణదాసుగారు చేసిన "శుద్ధ నిర్గుణ తత్వకందార్థదరువు" లను గ్రంథములోని యమృతసారమును, మాతాతగారు ఆదిరాజు తిరుమలరావుగారు చేసిన "అచలరహస్యప్రదీపిక" అను గ్రంథములోని ఆనందసారమును, మల్లాది వెంకటనాగభూషణముగారును తాను

రచించిన "శాంతిదానుకాశతము, శ్యామాపురాణము, గురు
లీల" యను గ్రంథములలోని బ్రహ్మానందసారమును, ఆత్మీయ
సోదరుడు శేషంరాజుగారు వ్రాసిన 'ఎఱుకపాట' అను శేషాను
భవముగోరి ఏకాగ్రసారమును జూపి, పుష్పచాపులు రెం
టిని దూరించు కోమలహస్తమును శిరమున నుంచి. శ్యామా
మంత్రోపదేశము చేసి, ఆ రహస్యము తెలిపి, సమస్తము శ్యా
మగ శ్యామా విలాసముగ హృదయగతము గావించిరి. సర్వ
మునదేగాన, తానే గురురూపమని, శిష్యరూపము తనదేనని, అనె
వారు. వినేవారు, కాదనువారు, ఔననువారు. గురుస్వరూప
మే, జ్ఞానస్వరూపమే గనుక ఇంకా నీవే ఆ గురుస్వరూపము,
జ్ఞానాకారము గనుక నీకు మించినదేదీ లేదు. నీవు కానిదేదీ లేదు.
అంతా నీవే. అదియు స్వప్నప్రాయముగాని నిజముగా లేదు. అన్ని
బోధలు ఈ బోధ క్రీడిదేగాని వైవి గావు. వై బోధగాని, క్రీడి
బోధగాని, యన్నియు శ్యామాపాగా లీలగా వున్నట్లుండుటేగాని
లేవు. ఉన్నవి బట్టబయలు. కదలదు. మెదలదు. దానికి నామ
రూప క్రియలు లేవు. దిగులు లేదు సంతోషము లేదు. ఏమి
లేదు. అంతటదే. సర్వమాక్రమించి యున్నది. ఇంతకు మిక్కిలి
లేదు. ఇదే పరమ రహస్యము. ఇదే నిష్కళంకతత్త్వము. ఇదే
నిరాకార నిరంజన నిర్గుణ పరమతత్త్వము. ఇదే ముమ్మాటికి
నిజము! కనుక లేని దశను పరికించి చూడుమని తెలియజేసి,
ఏకమై నటువంటి ప్రేమానుసారముతో బుజ్జగించి, బ్రహ్మాండము
లన్ని నీవే గదా! పిండాండములన్ని నీవేగదా! అంతాఇక సంశ
యము లేదుగదా! అని నమ్మ చెప్పిరి. తెలిపిరి.

అప్పుడు నేను పొందిన బ్రహ్మానందస్థితి జెప్పనలవిగాదు. ఏమి జెప్పుదు. ఎంతటి మహానీయులును జెప్పలేని స్థితిని నేనేమి జెప్పుదును. ఆ నిర్విషయానందమును, పాపరహితమును, కళంకము లేని యమృత సారమును, అనుభవము గాని యనుభవమును గోలి మితిలేనిఆనందముతో నిమగ్నమై యొడలెఱుంగక ఆనందపుచికల నోలలాడితిని. లేనిచిత్రంలో అంతా వినోదముగా లీలగా గురుమూర్తియే ఆడుచున్నాడను విశ్వాసమునే సవిస్మితిని. ఈ పరమలోకైకమూర్తిని (జ్ఞానస్వరూపమును)క్షణమైన విడువలేకపోతిని. అన్ని భ్రాంతులను వదలించుకొనుట నేర్చితినిగాని యీ మహామహునియందు(జ్ఞానానుభవమునందు) భ్రాంతిని విడువజాలక హృదయమందు క్షణము యేమఱక సకలము శ్యామా విలాసముగ భావించుచు సదా ఆనందమును ద్రావుచుంటిని. ఎందువల్లనని సందేహించుటకు వీలులేదు. ఆ పరమదశ యొక్క మహామాయయొక్క నటన యిట్టిదో. ఈ మహానీయుని కేమి సమర్పింతును. ఏమియు నక్కఱలేదు. ప్రపంచాతీతునకు ప్రపంచములోనివి యేవి యిత్తును. నాప్రియమైన సద్గురుమూర్తి పరమాత్మయొక్క మహాలీలవల్ల హృదయమే అర్పించితిని. వెంటనే జగమేది ? అర్పించుటకు నే నెవరని చెప్పేది. కనుక ఎంతసేపు కలలో యున్నట్లుగా యుండి యనుభవము చెప్పుటకు ! చెప్పువారు, వినువారు అంతా మెలుకేకదా. ఎఱుక వున్నట్టుగావుండి పోనే పోవును గదా. ఉండి లేనిదానిలో యనుభవమును, ఎఱుక మాత్రపు దశను, ప్రపంచాతీతమును, హృదయానందమును, ఆనందరస

మును, దలంచి తలంచి హృదయమగ్నులై పోవుటయే గాని యిక నేమి చెప్పగలరు చెప్పుమనే దెవరు ? ఆనంద మెవరు? అంతా ఆ పరమాణువు యొక్క మహాత్మ్యమే కదా ! ఇదియు నున్నట్టులుండుటే యని యనుటయు, అంతా గురుమూర్తి యొక్క ప్రజ్ఞానముయొక్క లీలయే కారణము. గురువు శిష్యులయొక్క నేర్పరితనము. తల్లి మంచిదయిన బిడ్డలు మంచివారగుదురు. ఇక్కడ సద్గురుమూర్తి యెట్టివారయితే వారిశిష్యులు అట్టివారే అగుదురు. అట్టివారు ఇట్టివారుఅని అనుకోవడమేకాని యెట్టివారు యెక్కడలేరు. తోచుట పోవుట వాంఛక. తోచిపోయే దానిలో ఎవరువ్రాసిరి. ఎవరును లేరు. గురుమూర్తియైన ప్రజ్ఞానమైన శ్యామా లీలయే యిట్లు పరిణమించినది. (అని అనుభవజ్ఞులకు దెలియును.)

మూర్తులయందు ప్రేమ లేకపోవుటకు కారణమేమి యని ప్రశ్నవచ్చె — వారియందు ప్రేమ లేకపోలేదు. తమ్ము తాము దెలుసుకొని సానందులై లీలామాత్రముగా చరించు మహనీయులని ప్రేమించుచునే యుంటిని. కాని దైవములని భక్తి లేదు. అయితే చిన్నప్పటినుండి మహేశ్వరుని శ్రీరామచంద్రుని భక్తి చేయుచునే యుంటిని. సంసారములు లేక చరించువారి సేవవలననే నాకును వియోగవిరాగములు కలిగిన వని గట్టిగానమ్మినయ్యెను. వారిని సేవచేయుచుంటినేగాని యే బాధలు తప్పవయ్యెను. అదియునుగాక త్రిమూర్తులకు ఆధారము పరమపురుషుడనియు, పురుషోత్తముడనియు, ఆద్యంతరహితుడనియు, నిరాకారుడనియు, నిర్గుణబ్రహ్మమనియు ననేక

గ్రంథములలో నుండె. అందు సీతారామాంజనేయ సంవాదము భగవద్గీత, శుకబ్రహ్మకైవల్యమునందు సాంఖ్యతారకయోగము లకన్న ధ్యానయోగమే శ్రేష్టమనియుండె. సాంఖ్యతారకములు యెందువల్ల తక్కువయని ప్రశ్నరావచ్చును. ఎందువల్లనంటే తక్కువేమిలేదుకాని వస్తువును నిరూపించుటలో దూరముగా నుండిచెప్పుకోవడము. ధ్యానయోగమన్న ఉన్నదానినిగుర్తించి మాయమగుదశ. కనుక అన్ని యోగములకన్న ధ్యానయోగము కావలెననే వాంఛ. ఇంతేకాని ఎవరిని అడుగలేదు. అవునా కాదాయని మనస్సు విమర్శన చెయ్యడమే కాని యెవరిని యడుగలేదు. ఎవరిని అడుగకుండా నీకుదృష్టమేమి యనిప్రశ్న యితే! ప్రహ్లాదుడు, ధృవుడు, యెవరినియడిగి భగవంతుని ప్రత్యక్షము చేసుకొనినారు. ప్రహ్లాదునికి తండ్రియొక్క పట్టు దలచేత ప్రత్యక్షమయ్యెను. ధృవునికి సవితితల్లి యవమానము చేతప్రత్యక్షమయ్యెను. వీరికి అవమానముచేత మనసు విరాగముచెంది పరమభక్తులైరి. జానాబాయి యనుచిన్నపిల్ల మనసుకు వైరాగ్యమెవ్వరు బోధించిరి. ఆలాగుననే స్వభావసిద్ధముగా మారవలసినదేగాని, దేశములు తిరుగుటచేతగాని, తీర్థయాత్రలచేతగాని, ఉపదేశముచేతగాని, వైరాగ్యముసిద్ధింపదు. కాని మహావైరాగ్య సంపన్నులై సదా శాంతమనస్కులై జగము కలగా, ఆ కలవున్నదో లేదో వూహించి చెప్పలేని పరమ ఉత్కృష్టదశనుగాంచు జ్ఞానరూపులగు మహనీయుల దర్శనము దివ్యకటాక్షమొక్కసారి తటస్థపడిన సర్వపాపములు హరించును. పాపమనగా అజ్ఞానదశ. అజ్ఞానమువదలి పరమా

ర్థదశనొందును. ఆలాగుననే యీ కలలో వారందరు యెట్లు మేలుకొనిరో ఆవిధముగనే మూర్తులును మేలుకొనినవారే. అందుచే వారియందు ద్వైతబుద్ధి లేకపోయినది. లేకపోవడము, ఉండడము, యినియంతయు యొకయాటయే. గురుమూర్తి యొక్క శ్యామాలీలా విశేషమేగాని యింకొకటికాదు. ఇన్ని రకములుగా యిన్ని యుగములుగా యింతవిచిత్రముగా నున్న సృష్టికిని లేనివికారమే. ఈ వికారముచేతనే తలంపులన్నియు అడుగంటినవి. ఇంతేగాని యేదియునిలుచునది కాదు. కాబట్టి ఆకలలో అందరివలెనే నేను ప్రత్యక్షమైన భగవంతునివల్ల కడతేరితిని ఆనందించుటమేకాని, అంతయు మాయికమే. అనునది, విన్నది. అంతయని యింతయని యోచకు. అంతయునున్న స్థానమదే। ఓం శాంతిః। జగన్ సద్గురు।

...—...

2. మాయాతరంగిణీ కథ.

కలవచ్చినది. ఆ కలలో ఒకనెలతవచ్చె. లోకముసత్యమనితలచె. కష్టసుఖములకు తల్లడిల్లుచుండె. ఎందుకు యిట్లా అనిపించవలె అనితలంచె. దేవుడీక్షేత్రాన్ని కల్పించి యింత మాయగా ఎందుకుసృష్టించాలె అనిఅనుకొనె. ఆదిలో యీ జీవులను ఎందుకుకల్పించాలి యనియనుకొనె. దీని రహస్యం తెలియదాయె. చెప్పువారెవరు. ఎవరినన్నా అడుగుదామా అనితలంచె. అందరు సంకల్పము కలవారే. లోకములో గురువులకొరకు ప్రయాసపడుట, శిష్యులకు గుణములు వదలిపెట్టె సత్తాలేకపోవుట చూచుచుంటిని. అందువల్ల మనగుణముకును

రనిదే గురువువల్ల లాభమేమని నిరుత్సాహముతో నుంటినిగాని ప్రయత్నము మానలేదు. అంతట భక్తులను యుక్తులను శివ రాములయందు లక్ష్యముఁనిలిపె. త్రిమూర్తు లొక్కటేనని భేద ములేకపోయె. అందులో శివునియందు ధ్యానము. మూడవ నేత్రము పాములులేని శివుడు గాన్పించుచుండె. ధ్యానించు చుండె. కొందరు పరవశత్వ పాట చూచె. వారుభజనలు చేయుట పడుటచూచె. ఎట్లావీరికీ దశవచ్చునని ఆలోచించె. బాల్యములో అల్లిబిల్లి తిరిగినప్పుడు నరములుకదిలి మత్తుగా వచ్చిపడుట జ్ఞప్తికివచ్చె. ఇది అంతేనని యెంచి అనుభవము వల్ల నిజమని యనుకొనె. ఆదశలో శివుడు తాను లేకపోయె. అయోమయ మాయె. తెలివి యున్నంత వరకు నామ రూప జగములుండును. తెలివిలేనప్పుడు అయోమయమని నిశ్చయిం చుకొనె. దానినేల నిరామయమనరాదు ? మనస్సు జగత్తులు లేవుగదా. అంతేనని ఆరూఢముగ తెలుపువారెవరు ? తెలివి లేకున్న నేమియు లేదన్న సంగతిఅప్పుడు తెలియఁదయ్యె. అనేక సార్లాఅవస్థ కలుగుచుండె. పైత్యభ్రమ కాదు. లోకాలు మూర్తులు సంకల్పమున్నంతవరకు సుఖదుఃఖాలు భక్తులు భజనలు సేవ చెయ్యటాలుంటవి. ఇనుమైన బంగారమైన బంధము బంధమే. అని లోకాలయందు ధ్యానములేకపోయె.

లోకమంతా కళకళ లాడుతూ వున్నది. అన్నిమారు తున్నను ఆ కాంతిమారుటలేదు. చీకటిలో రాత్రిలో సూర్యు నిలో పిపీలికాదిబ్రహ్మపర్యంత మాకాంతివున్నది. మెరుపుదీప మొకటైనా బుడ్లన్నిటిలో ప్రకాశించుచున్నది. బుడ్లు వేరు

వేరు రంగులు కలిగివున్నవి. ఆలాగే ప్రపంచములో అన్ని
రూపాలు బుడ్గవలె, వున్నవి. అంతటనున్న గుప్తగా సచ్చి
దానందరూప భగవంతుడు ప్రకాశించుచు వుంటేనే, యివి
కాంతిగా నున్నవని తలంచె. కృష్ణుడు రూపాలు మాయిక
మని, నిరాకార భగవంతుడు క్షేత్రములన్నిటియందు క్షేత్రజ్ఞు
డై యున్నాడని చెప్పుటచూచెను. అదినమ్మకమయ్యెను. జీవుడు
విడిగా లేడు దేవుడే. ఆదేవుని తెలిసినను తానుదెలిసినట్లే.
కాని ఆదేవుని దివ్యజ్యోతిని తెలియాలెనని తలంచె. గట్టిగా
ప్రయత్నించె. జ్ఞానేంద్రియాలు సంకల్పముతో వుంటే, మనస్సు
యిటువొర్లి యీలోకముచూస్తుంది. [illegible]ప దృష్టితో యిలా
వుంటుంది. ఆ దృష్టి లేకపోతే, యేమియనుభవమని ఆలోచించె.
అంతట కమలాలు ఆ స్థానములు అందుండు దేవతలు ఆయాస్థల
ములభావించె. అవి [illegible]లాకాన్పించె, ఏస్థానముదగ్గర ఆలోచన
వుంటే క్రింది దేహము మరుపునకువచ్చె. కంఠస్థానములో
తనమాయా మనుష్యరూపు చూచె. భ్రుకుటి స్థానములో
పాములు మూడనకన్ను జటాజూటములేనట్టి నవ్వుచున్న శివుని
చూచె. ఆస్వరూపము దేహము మరచె. తర్వాత సహస్రార
ము దానిమధ్య సూక్ష్మమైన అంతులేనిదివ్య కాంతిని లక్ష్యము
చేసె. కాంచె. అనంతరము మనస్సు లేదు. ఏమిలేదు. తరంగ
తరంగాలుగా యొడలు జల్లుమనిన కలిగేయానంద మగుచుండె.
అయోమయమే అయ్యె. ఏమిలేదు. అమనస్కమేలకాదు ?
అనుభవము లెరుంగునంతవరకు నేనున్నాను. ఎరుగుచున్నాను.
నేను వీని అతీతమును. అవిఅనుకుంటే కనుపడునని, అనుకోక

పోతే కనుపడవని, నిర్ణయముచేసుకొనె. ఆ అయోమయావ స్థను, ఆనందముతో కూడినదానిని, మరువలేదు. దానిని తలంచిన దేహముమరచుట, ఆనందముకల్గుటజరిగె. ఇదే నిరామయ నిజస్వరూపమేమో యని యనుమానము కలిగె. తెలుపువారెవరు ? ఎవరిని అడుగలేదు. జగత్తు సంకల్పములు లేనిదశ అది. చాలా వింతయినది. అంతట ఆ సంకల్పము సోహంభావనచేత ఆపుతారని, ఆ సంకల్పము నిలిపితే నిరామయావస్థ వచ్చునేమోనని భ్రాంతిపడినా. ఉశ్వాస నిశ్వాసములతో సోహంజపించుచు తదేకాగ్రముగా లక్షించుచుండగా శాంతముగానున్నదికాని యిది సంకల్పములో లేనిదే. తక్కువదే. అల్పమే. నేను మనోతీతమును. ఇది యొకభ్రమ యని తెలుసుకొని దానిని ఆపె. చెవులలో వ్రేళ్ళు పెట్టుకొని ధ్వనులాలకించగా ఘంటయొక్క చివరధ్వనివలె వినుపించె. దీనిని ఓం లాగా వింటూ తదేకధ్యానములో యుండగా నిరామయమే అయ్యె. చిక్కులు గాంచగా చివరకు లీలగా బంగారు చాయగా, తెలిక నీలిచాయగా దోచె. సూక్ష్మ మహాజ్యోతి తోచె. ఆనందమే. అయోమయముగా నుండె. నిరామయమే అని నమ్మకమగుచుండె. తెల్పువారు లేరు. ఎవరిని అడుగుదామనిన, మనసు ఉత్సాహపడదు. ఈసాధన లన్ని ముద్రలన్ని సంకల్పము వున్న వున్నవి. లేకున్న లేవు. అన్నిటికి మూలము నిరామయమేమో అని అనుమానము కలిగె. కాని ఎవరిని అడుగకపోయె. తనలో తానే నిర్ణయించుకొనె. తారకలక్ష్యములలో దేవుని తనను ఎడముగా చూచుకొనుటే. ఇది

గాక జీవరాసుల కంటి పాపలబట్టి ఆదివ్యకాంతియే యేదానికి తగినట్టుగా దానికి కనిపించుచున్నదేమోనని భావించినాను. నిజమనినమ్మినాను. భావమభావమయ్యె. ఇంకొక మార్గమున్నదా అని యోచించె. కొన్ని గ్రంథాలు చూచుట సాగె.

పంచీకరణము చూచె. ఇంద్రియాల నిర్మాణం ఎఱిగె. వీని అన్నిటి మెఱిగే జ్ఞానం నేను అని తేలె అయితే గ్రామఫోను పాటలాగా యీ దేహం యింద్రియాలు జ్ఞానసత్తా వల్ల ఆడుచున్నవేమో అని అనుమానించె. ఇదేగదా జ్ఞాత. ఇది నామరూపక్రియలు లేకుండా వున్నది గదా. అదిగదా గొప్పది. అది యెందుకు శివుడు గాదు. ఎందుకు నేను గాదు అని యోచించె. జ్ఞాత దగ్గఱ అనుమానము కలిగె. ఆకాశము నిర్మలమే. రూపము లేనిదే. ఇది యేలాపగులుతుంది. ఎట్లు అర్థభాగమై జ్ఞాత అవుతుంది. జ్ఞాత ఒక్కటే. అదే నేను. అది ప్రపంచమంతా వున్నది. నేనదియని ప్రపంచమంతా అన్ని జీవరాసులలో అంతే అని అదే నేనని నేను నిండియున్నట్లుగా భావించె. జగత్తంతా నిండినట్లయినా, నిరామమయ్యె. జీవుడు కనుపడ లేదు. జ్ఞాతే అంతా నిండివున్నది. దానికదలిక లేదు. లోకాలంతా నిండి వున్నది. దానికి చావెక్కడ. పుటుక యెక్కడ. ఎట్లు సంభవించును. గ్రంథాలలో చావులు పుటుకలు నిర్ణయమున్నదే ! ఏది అబద్ధం ? జ్ఞాతకు కులము లేదు. మతము లేదు. చరాచర జగత్తుకల్లా అదే కారణమని నిశ్చయించె. ఆ జ్ఞాత యీ లోకములో బొమ్మలనిండా యున్నది. నా యనుభవమెంతో ప్రతి జీవియనుభవ మంతేగదా_అది అహంకారము. కలవచ్చినప్పు

డుండే బొమ్మలనిండా లోకమంతా నిండివున్నది. ఆ బొమ్మలలో ఒకబొమ్మ అహంకారముచేత యితరము వేరుగా చూచుకొనుటేగాని వేరుకాదు. ఆలాగే యిప్పుడును. ఆ అహంకారము నేను. యీ లోకమంతా ఉన్నాను. ఈబొమ్మతోచి యీ జగత్తుతోచగా, యీబొమ్మ నేననితలంచి అన్నిటిని వేరుగా చూచుచున్నా నేమో అని అనుమానం కలిగింది నేను అహంకారమైతే, యీ బొమ్మతోగూడి యీలోకముచూస్తున్నాననుకొనె. కూడియుండుట యెందుకు. ఈ లోకాలు ఎక్కడనున్నవి. కలలో ఆబొమ్మ సంకల్పం తోచడముగదా. ఆలాగా యీబొమ్మ యీ లోకమే[illegible] తారని ఆలోచించుచూ యున్నాను. ఇన్నితిప్ప[illegible] నేనే పడ్డా. వ్యూహాచొప్పున విచారించుకున్నా. ఇదం[illegible]ను అని పట్టుపట్టి, భగవంతుని నాలో కట్టివేసితేగాని, గతి[illegible]. అని, 5 సవత్స రములు గుణములు మార్చుకొనుచు యిహలోక పరలోక సుఖములు వదలిపెట్టి ప్రార్థన చేసినాడు.

ఇట్లుండగా నా ప్రాణమిత్రము సౌ॥చుక్కమ్మ యొక్క కుమార్తె నా హృదయముపంటిది సీతారామమ్మ యీ కలనుండి మాయమయ్యెను — ఆలోచనలు స్తంభించిపోయెను. నిర్వికారమయ్యెను. అయోమయ మయ్యెను తీవ్రమైనదిగులు చేతనుగాని తీవ్రమైన సంతోషముచేత గాని మనస్సు పట్టీ గొట్టును అప్పటిదశ అయోమయ మయ్యెను — నిరామయ అనుభవమేనని అప్పుడు తెలియదు. చాలావిరక్తికలిగి పరమార్థమేగాక ఇకదేనియందును మనస్సు నిలవనిదయ్యెను — దెలి

యుటవెట్లు. దిగులుచే అయోమయమే — ఈ అవస్థలనే విమర్శించుకొనుట అయ్యెను. తీవ్రముగా విమర్శింపగా నదియేదశ ఇట్లవస్థపడుచుంటిని.

ఇంకా అనుమానములు కలిగె. బ్రహ్మానందము త్రాడుమీద పాములాగా, ఎండమావులలో నీళ్లులాగా లోకము అనిపించునని గ్రంథాలు చెప్పుచున్నవే అట్లయిన ఎండమావులనీళ్లు పాముతో చేవిగాని లేవుగదా. కొంచెము కొంచెము లేకపోతవా. పోతే తోచేదిఅంతా పోవలె. అలాగాయీజగత్తంతా ఆ నేననే అహంకారముమీద తోచిందేమో. అట్లా నమ్మేటట్టుగా వ్యూహ అనిపిస్తుందిగదా. ఇందులో యీ లేని జగమునిలిచి, ఒక్కబ్రహ్మకు మోక్షమా అని అనుమానించె. నేననగా జ్ఞాతగదా. జీవుడుకాడుగదా, కాబట్టి నాకుబంధము వస్తే జగత్తంతా రావలెగదా. ఒకచిన్న దేహమే లా అవుతుంది అని అనిపించె. జగము లేనిదనుచు చచ్చేటప్పుడు బ్రహ్మలో కలవాలెనని జీవసమాధులు కావలెనని యత్నించు సవికల్ప సమాధుల మార్గాలు దోషమేల కావని యోచించె? ఈ కనుపడే లోకమే కల్లయితే అనుమానించే లోకాలు సత్యమా అని గట్టి అనుమానము కలిగె, ఈ రహస్యం ఎట్లా తెలుస్తుంది. శివుడు గురురూపమైవచ్చి చెప్పినన్న పెద్దల వాక్యం నమ్మి భక్తిగావుంటిని. శివుడనగా సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపమే అనినమ్మియుంటిని. మాటిమాటికి సీతా రామాంజనేయసంవాదము లోని— కనుమూసిన కనుతెరచిన ఘనసచ్చిత్సుఖ మయాత్మ గనుగొనకున్నం। కనుమూసిన

కనుదెరచిన । కనుపడు వెలిలో మనోవికారమె వత్సా — అనునది మరపునకురాదు. దానిమర్మము ఏలా తెలుస్తుంది. కానిహృదయము దిగులుచే నిండియుండె. ఆదిగులుచే గూడా అయోమయముగా నుండెను. శివుడు గురురూపమైవచ్చె. సంకల్పసిద్ధివల్ల ప్రత్యక్షమై గురుమూర్తియై నా మోహాల గ్రహించు నా యూహాల నే రూఢిపరచుచు సంశయములు దీర్చుచు కంటనిర్మాణము రంగులు పాపపరంజ్యోతి విషయమై బోధించుచు స్వానుభవదశ నందించె. మనస్సు గంభీరమైలోకాల నిండె. నేను సర్వాత్మగా తెలిసిపోయె. జగములు మనసుతో వెలివిలో తెలిసికొనేదానిలో రహితమాయె. వచింపరాని సంతోషముకలిగె. బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి—బ్రహ్మము నుదెలిసినవాడు బ్రహ్మమేయని యొక యుపనిషత్తుల గ్రంథము లోనుండె. అందుచే స్వానందదాయకుడగు గురువును బ్రహ్మ ముగానేభావించితి. తృప్తియగుచుండె. కొన్ని సంశయముల డిగితిని. శ్యామా మంత్ర రహస్యాదులు తెలిపి ఇట్లుబోధించె. నీకు కలలాగా, ఆ నీకు యీ జాగ్రత కలలాగావచ్చినది. ఆ నీవు లోకమంతా నున్నావు. లోకం నీలో నున్నది. అనిచెప్పె. ఈ లోకమంతా నీదేహామే నీవేవిశ్వరూపమవు. అంతా నీలీల యే యని తెలిపె. నిజమని గోచరమయ్యె. అంత హృదయము శాంతమయ్యె. ఆ శాంతి అమనస్కము నిరామయ ముక్తి యే యయ్యె—ఈ బోధకువలయు పంచాక్షర అష్టాక్షరీ మహా వాక్యాలు, పంచదశి షోడశి ద్వాదశుల శ్యామావిలాసరహ స్యములు తెలిపె—అంతట తానానుహా దహాంగాగముగా ప్రజ్ఞా

నముగా లోకమంత యున్నట్లుగా లోకము తనలోయున్నట్లుగా శ్యామావిలాసముగ భాపించుండె. ఆనందములో లీనమగుచుండె. బ్రహ్మానందమయ్యె. నిజమే. తె లు పు న దెవరు? తెలుసుకొనేదెవరు? చిత్రమయ్యె. చిచ్ఛక్తి నాటకము శ్యామావిలాసము.

3. మా యా లీ లా మ హా త్మ్య ం.

కలవచ్చింది. ఆకలలో ఒక మాయాతరంగం వచ్చింది. అది స్వానుభవమును గుర్తిస్తు గురుధ్యానం చేసుకొని చెలికత్తెకు చెప్పుచున్నది—మనస్సు నిలిపి తెలిస్తే సులభమే— మనస్సుయొక్క మర్మము తెలిస్తే సకలం తెలుస్తుంది. దానిని అణగగొట్టాలనని ప్రయత్నిస్తే లాభము లేదు. ఆ యోచించేది అదే గదా. అది ఏది అనుకొంటే ఆరూపాలన్నీ అది ధరించి, తనకు తాను వేరుగా నిలచి, చూచుకొని. నిజమని భ్రాంతిపడి అవస్థ పడుతుంది. కల అంతా అంతేగా. నేను ఆత్మనని భావించగా, నాయందీ లోకమంతా ఉన్నది. యోచించేయూహ యీలోకం కన్నా గొప్పది కాదా. కాన ఊహే గొప్పది. అనుకుంటే కనపడే కల లోకములాగా, యీలోకము అనుకుంటునే కనపడుతుంది. లోకం నీలోనిదే అనుకొనే లోపలిదే. కాన కలలాగా మనస్సులోనిదే. ఇది చిత్రము. చాలా విచిత్రము. అన్ని వ్యవహారాలు, రూపాలు, ఆటలు, ఆరాటాలు. అంతామనస్సే. ఎండలో వేడిపొంగితే ఎండమావులు కనుపడుచున్నవిగాని లేవు. వేడి లేకపోతే పోతవి. ఈలోకాలు మనస్సుంటే ఉండును.

లేకపోతే పోవును. కలఅంతా మనస్సులోనిదే. ఆలాగా యీ జాగ్రతకూడాను. ఇదేగదా తెలిసేదీ ప్రపంచాలను. ఇదే తెలివి. నిలవరించి చూచితే మనస్సే తెలివి. లోకమంతా ఉన్నది. దీనిలో లోకమున్నది. పాఠం మారింది. పూర్వం ప్రపంచములో బొమ్మ. బొమ్మలో మనస్సు. ఇప్పుడు మనస్సులో ప్రపంచం. ప్రపంచంలో బొమ్మ. తలక్రిందులు. ఆశ్చర్యం. నిజమింతే. తెలిస్తే శ్యామావిలాసమే. కలఆతెలుసుకొనే దానిలోనేయున్నది. ఎప్పుడు పుట్టినది. ఎక్కడ ఆడినది. ఎక్కడ లయము. తెలుసుకొనే దానితోనే పోయె. ఎచ్చటికో. ఎచ్చటికి? మాయంకావడమే. మాయంటేయిదే. ఈ జాగ్రతకూడా అంతేసుమా. మాయాప్రపంచమంటామా! ఇదీ యీలాగా తేలాలెను. జాగ్రత ఆ మనస్సులోనే. మనస్సుసంకల్పమాత్రం. దానిలో యీలా కనుపడడమే. తెలివేయిది. తెలుసుకొనేది లేకపోతే దానిలో తోచుచు తెలియబడేదీలేదు. ఇక శేషము ఆదిశేషుడేగా. అదేగా నిరామయ నిర్గుణము. అనంతుడు. సంకల్పము లేకపోతే నిస్సంకల్పమే కదా. నామరూపక్రియా రహితమేగదా. ఈ తెలుసుకొనేది పరమాణువు. సూర్య చంద్రాదు లెన్నిఅయినా ఆ సూక్ష్మ కాంతికి చాలవు. మనస్సు తనలో లోకాలను చూచి వేఱని భ్రాంతిపడినట్లుగా సూక్ష్మజ్యోతి తనలో లోకాలన్ని చూచుకొని వేరనితలచి భ్రాంతిపడింది. నిరామయమందు స్వయంజ్యోతి పరమాణువుగా స్వయంభువగా నున్నట్లున్నది. సందులేనిదానిలో కలవలె యీజగత్తు తోచింది. ఇట్లాఅనుకొనేది

అదే. నిజమెరుకపడె. తావేలేదు జగమేది? రహితంరహితం. నిజస్థితి ఎరుగక వెతలుబడ్డామని ప్రగల్భములు కొట్టరాదట. కష్టమొక్కటికలదా. అదిఒకటే. అతిరహస్యముబట్టబయలు. పరమార్థంగాదా. మహాత్ములై శిష్యులకు సత్యమిది అని మనస్సుకు ఆనందంకలుగజేసి శిష్యులతోతాము ఆనందముతోలీనంగావడమేగదా. ఆనందమో బ్రహ్మానందమో. ఔనోకాదో చెప్పేవారేరి? శ్యామావిలాసానుభవాన చూడు.

అన్నియు అనిపించడమే. ఎవరికి. నాకే. ఎరుకార్థం. నా ఆటే తమాషా అయింది. నా పాటే పుస్తకాలయింది. భ్రమించా. చిక్కబడ్డా. తెలివిదెచ్చుకొనినిలబడ్డా. నేనువేరునీవువేరు అనితలిచా. ప్రపంచంవేఱనిసేవచేశా. ప్రపంచం నేనేనని సేవచేస్తున్నా. గురువుగా శిష్యుడుగా అనేక రకములుగా అనుకొన్నాను. అయినాను. అట్లా అనిపించడమే. మనస్సేనేనని ధృవపడతా. జీవుడనంటా. దేవుడనంటా నేనెక్కువ నీవు తక్కువ అని అంటా. తెలివి మఱపు లీనంచేస్తా. బాధము, ముక్తిలనిఅంటా. ఏమిలేదంటా. నేనుబ్రహ్మమంటా. అచలమే అసలంటా. అలనుకోవడమేలేదు. నేనేలేదు. నాలోనిజగములికనెచ్చట? ఇదియే శ్యామావిలాసము ఇకఏమున్నది? ఆమోమయమో నిరామయమో ఏమో ఆనితలంచితే బ్రహ్మానందమే నిలువబడి ఔనని కాదని చెప్పేదేమి? అనుభవము అంటేఎవరికి? శుద్ధతెలివికి. గురుజ్ఞప్తికి. ఇదాకానికి కారణముగా నిరాకారానికి కార్యంగా వున్నదంటా. కాను కాదు అట్లా అంటే నిర్గుణానికి గుణమున్నట్టు కాదా. కాన

నిర్గుణం అంగానే అచలంగా ఉన్నది. నేనున్నట్లుగా నేనే స్వయంగా తోచాను. స్వాయంభువనని తెల్సుకొన్నా. ఔనా కాదా అంటే, నా అనే అనుభవం పొంది చూచుకుని అంటా. ఎవరితో నా యింకో రూపముతో. అది అంతా నా ఆటే నా వాటే- తలచి పొంగి పోతా- ఎక్కడికి కలలో లోకం ఎక్కడికి పోయిందో చెప్పితే చెప్తుతాను అనిఅరుట ఎవరితో నాలో నాలోనే ఆట చిత్రం విచిత్రం రహితం రహితం అనే భావం,లయం అయింది అయింది. ఏమయింది. చిచ్ఛక్తియ నెశ్యామావిలా సమయింది. ఈజవాబే తమాషా. గురువుగా, గురువుకు గురువుగా, శిష్యురాలిగా అనేకంగా అయినా. కానా-కాదు. అనుపించుకొనుచున్నాను. అనుకొనే భావం తొలగి లయం——ఎన్ని చిత్రాలురా నాయనా.

కలలో కల మిక్కుటమై పోయె. మందిగా రాను. తమాషాలు చెయ్యను. తంత్రాలు చెయ్యనూ. పోను. శ్యామ ఏమిచేసిందంటే. ఒక దేవుడుగా దేవిగా వచ్చె. కొన్ని ప్రసంగాలు వచ్చె. అంతట దేవుడేమన్నాడంటే, ఇది తా ఏమిటనుకొన్నావు. పుట్టుట లేదు. చచ్చుట లేదు. తోచుట,పోవుట, నాకు స్వభావం. అసలు జగత్తే లేదు. నీవు లేవు. నేను లేను. ఇది తెలుసుకోవలంటే హృదయపూర్వకంగా భగవంతునిగా ఒకరిని తెలసినవారిని, చూచుకొని, అనగా అతడే గురువు. అతడు మనకంటికి మనస్సుకు దేవుడుగానే యుండవలెను. అట్లు కనబడవలెను. తర్వాత శ్రద్ధగా ఆత్మవిషయం వింటూ వుండాలె. తర్వాత యిట్లా చెప్పుచూ,ఏమిచెప్పినాడంటే-జ్ఞానంకలిగి, నేను.

అనునదేది, అని విచారింపగా దేహం కాదు. ఇంద్రియాలుకావు మనస్సూ కాదు నా దేహం, ఇంద్రియాలు నా మనస్సుని గ్రహించే జ్ఞానాన్ని. ఇదే తెలివి. ఆ తెలివే నీవు. అది మనోతీతము. దేహము ఇంద్రియాలయొక్క నామరూప క్రియ గుణములు తెలుసుకొనే తెలివికి లేవు—నా మనస్సుని తెలుసుకొనే నీవు, మనస్సుకు అతీతముగా వున్నావు. మనస్సుయొక్క సుఖదుఃఖములు గుణములు దానికీ లేవు. మనస్సుయొక్క గుణములు మనస్సును తెలిసేదాని కుండవు. నీకు నామ రూప క్రియలు గుణములు లేవు. ప్రతి జీవరాశిలో దేహం మనస్సు తెలివి యీమూడే ఉన్నవి. అన్నిటియందుండే తెలివికి నామ రూప క్రియ గుణములు లేవు.

ఆ తెలివి పంచభూతములన్నిటిని తెలియుచున్నది. పంచ భూత గుణములు దానికి లేవు. అది పిపీలికాది బ్రహ్మపర్యంతం అన్ని లోకాలలో అన్ని చోట్లను ఉన్నది. ఆకాశమే అన్ని చోట్లావున్నది. ఆకాశమును తెలిసే యీ తెలివి అంతటా వున్నది. ఈప్రపంచముపోయి కలప్రపంచమువచ్చిన అందులో అంతటవున్నది. కలపోయి సుషుప్తి వస్తే అచ్చట లోకాలు రూపాలు లేవు. ఈ తెలిసే గుర్తున్నది. ఆ తెలిసేది తెలివే. అది వున్నది. ఉండకున్న గుర్తు లేదు తెలుసుకునే తెలివున్నది. ఈజాగ్రత ప్రపంచమున్ను స్వప్న ప్రపంచమున్ను వున్నా లేకపోయినా ఆ తెలివి వున్నది. అదే నీవు. ప్రపంచమంతా వున్నది. నీలో వున్నవీ జగము. ఇదే ఎరుక. లోకం ఎరుకలో వున్నది. ఎరిగిన వున్నది. ఎరు

కున్న లేదు. ఇట్లా యోచించి నీవు లోకమంతా వున్నట్లు వూహించి వూహ లేక లోకం లేక ఆనందంకావలెను. ఈదశలో నేను అనువూహధ్యానం లేదు. దాంతో ఏమీ లేదు. జగాదులున్నా శ్యామా విలాసంగ నున్నట్లుండుటే. ఇదే తెలియాలె,

ఈ ఎఱుక అణుమాత్రమై పాపలందు తళతళాయిస్తూ వున్నది. నీవు యీ దేహం తగిలించుకొని యీలోకం—స్వప్న దేహం తగిలించుకొని స్వప్నలోకం - చూస్తున్నావు. స్వప్న దేహం లేకపోతే స్వప్నం లేదు. ఈ జాగరదేహం లేకపోతే జాగరం లేదు. స్వప్న దేహం స్వప్నలోకం ఆ లే ని ద శ లో లేనేలేవు. ఈ జాగరదేహం యీ జాగరలోకమున్నా యీ జాగరదేహం లేకపోతే లేవు. కలదేహంతో కలచూచినట్టుగా ఈ జాగరదేహంతో జాగరంచూస్తున్నావు. కలలో ఆ దేహం ఆ లోకం చూచి నమ్మి గట్టిగావున్నదన్నట్లు యిప్పుడీ లోకం నిజమంటావు. కలలో బొమ్మలనిండా నీవున్నావు. పాపలలో కుండా చూస్తున్నావు. ఆకలంతా తెలుసుకొనే దానిలోదే. తెలుసుకోవడం అనుకోవడం రెంటికి వారేమిటి? ఒకటే. ఆకల లోకం కాంతులు దానిలోనే. అది సూర్య చంద్రాదుల కన్న కాంతి కలది. పాపలలో తళతళాయిస్తూ అన్ని బొమ్మల నిండా వున్నది. ఆలోకమంతా స్వల్పంగా అనుకొనే కాంతిలోనేగా! మెలుకువలో తెలుస్తుంది. ఆ అనుకొనేది తెలిసేదేగా నీవు. అదేగా పాపలలో నిలతోయద మధ్యస్తమయింది. అది పరంజ్యోతి. తెలివి. దానిలో యీలోకంఅంతా వున్నది. కలకు జాగ్రిత మెలకువ. ఈ మెలుకువలోనుండి కల లేదన్నావు

నీవు నీవైనస్థితి యీ జాగ్రతకు మెలుకువ యైనది. ఆదశనుండి యీ జగత్తు చూడుము. ఆ నీయందే యీ లోకమంతా వచ్చింది. ఆ నీయొక్క దశను దెలియగా ఈ లోకం లేదు. కలలో కాన్పించే రూపాల కరణి జగము. ఇదే పదిహేనక్షరాలు. శ్యామాబాహ్య విలాస నాట్యము.

12.ఇట్లా కల తేలిన పిమ్మట నీవైన యీ పరమాణుదశయందే యీలోకమంతా వున్నది. కల సూక్ష్మమైన మనస్సులోనేగా వుంది. అంత రవ్వంతలోనే వున్నది. ఈలోకము.తా పరమాణువైన ఆ అణురూప తెలివిలో వున్నది. దీనిలో సందులేదు. సందులేనిదాంట్లో వున్నట్లుందీలోకం. తోస్తున్నది. తోచేది లేనిదేకాదా. స్వానుభవదశయందు మనస్సు మత్తుగా వుండి తెలిసినట్లుగా ఆనందంగా నుండి యేమో నిరామయంగా నుండును. ఇట్లా అని చెప్పేవారెవరు — అది అకళంకం— ఈ వృత్తబట్ట బయట ఏమీలేదు. ఇది పన్నెండు అక్షరాలు. ఇదే శ్యామానందదశ.

16లనిరామయమం దేమిలేదు. అట్లుండగా యీ తెలివి పరమాణువంత చిచ్ఛక్తి, ఎఱుక, స్వయంగా మహాత్తుగా తోచింది. తనలో ఆనందం పొంగేటప్పటికి, లోకాలు చూచుకొని, అన్నిటియందు తానుండి ఆటలాడుకొంటూ, చిత్రచిత్ర నటనలుగా ఉన్నది. పిల్లవాడి కానందానస్తే గంతులేసినట్లు జరిగింది. స్వానందానుభవంనలనగాని తెలియదు. కంటికి నల్ల అద్దం వేసుకుంటే నక్షత్రమండలందాకా నలుపు కనిపిస్తుంది. కాని లేదు. ఆలాగే ఆ పరమాణువందు లోకం తోచినను

బాహ్యానికి కాన్పించడమే, కానిలేదు. మనస్సులోకలతోచినా బాహ్యానికున్నలాగా కనిపిస్తుంది గాని లేదు. ఆలాగా యీ జాగ్రతలోకం కనపడుచున్నను లేదు—దీనికి యెఱుక మూలం — ఈ ఎఱుకకు మూలం లేదు. ఇది ఎరిగే జ్ఞానం. ఈ మూలా లేని గుర్తెరిగే శరీర మేమి లేదు. ఉన్నదన్నా మా అనుభవ పొందు. ఉన్నదేమో చెప్పు. చెప్పువారు వినువారు లేరి? ఈ మూలంలేని గుర్తెరిగే శరీరమేమి లేదు. ఇది పదహారక్షరాలు. ఇది శ్యామవిలాసమూలా —

ఈ మంత్రాలతో తంత్రాలు తెలిసి చిత్రాగా లేక పోతుంది—ఇదే నేను. నాలో అంతా వున్నదన్నట్లుగాతోస్తుంది గాని ఏమి పుట్ట లేదు. ఏమి చావలేదు. తోచుట పోవుట నాకు స్వభావం. అసలు జగత్తులేదు. నీవు లేవు నేనులేను. కంటికి పసిరిక అయితే ఎక్కడచూచినా పచ్చనైనట్లు భ్రమచేత ఎట్లా అనుకుంటే అట్లాకనబడుటమే. ఇంకేమిలేదు. ఇదంతాకల్ల. ఈ క్షణములోవున్నది. మఱుక్షణములో లేదు. ఎప్పటికప్పటికిక్రొత్త జగత్తులే. కొఱివి కాంతి ఒకటి. గిరగిరత్రిప్పితే తీగా కాన్పా మను. ఆ తీగ ఎచ్చోగా లేదు. ఎక్కడనున్న ఉన్నట్లుండుటే. క్రొత్తరాకడే క్రొత్తపోకడే. ఆలాగ యీజగత్తంతా క్షణము క్షణములో క్రొత్తదే. క్రొత్తదే. కొత్త ఆటే. కొత్తపాటే. అన్ని వింతలే. ఈ చిత్రమే శ్యామావిలాసం. శ్యామాస్వరూపమైతేగాని యీ విలాసమైపోరు. గీ। క్షణము క్షణముకు బ్రహ్మాండ చయములన్ని। పొందుచుండును, గురునిలో విందు గాను। కట కటా జీవుడూరికే కలకునోడు। ఏడ నున్నాడో

వానిదా జాడ గాంచు॥ అన్నట్లు గురువు అన్న యేగుర్తుదో అందులో క్షణము క్షణము క్రొత్తక్రొత్త జగత్తులే. క్రొత్త క్రొత్త వింతలే. ఈ వింతను గాంచుచున్న నిరంతర బ్రహ్మా నందం. జగాలు కష్టాలు సుఖాలు సెనిమా తెరపై బొమ్మల లాగా నగును చిత్రం. ఇదే ఇంద్రజాలం — యుగాలు సంవ త్సరాలు నెలలు రోజులు లేవు లేవు. అన్ని ఆక్షణములో అనిపించుట పోవుట. ఇదే వాడుక. క్షణము క్షణము అనిపించి పోయె. ఆ అనిపించి పోయే లీలా కాల చక్రంలో రెప్పపాటంత లో నే ఎ న్ని విచిత్రాలు ! ఎన్ని కోలాహాలాలు ! ఎన్ని చింతలు! ఎన్ని ఆర్భాటాలు! ఇట్లు శ్యామావిలా సము నెవరు వర్ణించగలరు! అంతు లేని బ్రహ్మాండాల్లోనియు పర మాణువులో నున్నట్లున్న తమాషా. లీల. చూడగాయేమున్న ది? ఏమున్న దందును! కలగదా. సముద్రము లో బుడగ బయలు దేరి, చూడు నేనొకసముద్రా న్నే అన్నట్లు;విశ్వమూర్తియైనసట నాస్వరూపమైన శ్యామావిలాసమయిన నాపెన్నిధానమైనజగ దేకరూపుడైన పరమాత్మయైన గురుమూర్తియందొక మూర్తి పలికి ఆడి యందులీనమగుచు తానేయదియయై ఆతానుస్వాను భవదశయై లీనమగుటగదా! మాయమగుటగదా! యీాలేని దానియందలి ఆనందలీల, శ్యామాలీల.

కలగాతలంచితే అచ్చమాంబాఅంటే 'ఆ' అనేకలవరిం తలో నీయనుభవ మేమో వింటానువ్రాసియిమ్మనికోరినటువంటి శ్రీయుత సౌ॥ప్రేమరాశియగు రామినేని చుక్కమ్మ గారను నాప్రాణమిత్రము కోర్కెదీర్ప యిట్లువ్రాయుట జరిగినది. అను

టకు వ్రాయుటకు వినుటకు యింకొక చేరి. ఈ మొక్క పాటి అచ్ఛమాంబ ఏది? పురుష ప్రకృతులు రెండు విడిచియుండవు. వున్నను యేకరూపం. తోచడా లీనం. తోచదా. లీనా లీనము గాదు. రహితం. రహితా. సదానిరామయ పరిపూర్ణమె కలదు. ఇట్లని యానందముగ చెప్పువారెక్క డైత చేపటినుండి కలరు! ఆది నిరామయుమని నిరూపించుటెట్లు! ఎవరికి? ఎచ్చట? ఉన్న గదా? సర్వం సద్గురోర్పణమస్తు అని యనేవారెవరట? ఏమో ఏమో యని గంభీరించి యూరకుండుచుటే. —శ్యామావిలాస మెరుంగువారికే చిద్విలాసానందా. ఓం శాంతిః.

తత్త్వములు

౧.

ప. తల్లి రామాయమ్మ గర్భ—తండ్రి యోగిభూషణుండు
కొల్లగ ప్రేమబోధ నేగ। జల్లువారు జగతిలోన ।తల్లి।

1 నెన్నుపాగిసురిలకెల్ల । మిన్నగు సద్గురునని
సన్నుతించె నన్ను ప్రేమ । నెన్నడు ఏమరక మనేను।

2- ఎఱుకయందు తోచునంత । ఎఱుకయందు నాకు అంతె
ఎఱుకయుందు పోవునంత । ఎఱుక తాను రహితమనెను।

3- కరి దిన్నా వెలగపండు । సరిగా యీ విశ్వమెల్ల
ఎఱుక లేక తోచి తానే । జరుపు లీలానాట్యమనెను॥

4- అన్ని ఇన్ని యనగనేల । ఏన్నివింత్తైన నాకు
వన్నెవన్నెల లీల లట్టే । కన్ను మూసిగి పోవ ననెను॥

5- మొక్కపాటి అచ్ఛమాంగా । మొక్కపోవని మోక్షవిూవె
సౌఖ్యము మాలోనయుంచువ కుక్క వ చూపించె మనకనెను॥

౨.

ప. అక్కలారా- అందరే । మక్కువాతో మ్రొక్కెని ॥అక్క॥
1- చుక్కవలెను శుద్ధమందున । చక్కగాను దోచుచుండిన
ఒక్క వెల్గులోన యుండె । మక్కువుంచిన మహితలంబు
2- గురుమూర్తి కరుణచేత । పరమాణు రహస్య మెఱిగి॥
వరలుచూడిన స్వప్నరీతి । జరుగుచుండెను జగపుగుట్టు ॥
3 నీవు మెవరో నీవు దెలసి । భావభావమందలి జగములెఱిగి
ఓవ దేహల చింతలుడిగి । భావాభావపరముగనుము ॥
4 సాటిలేని ఎఱుకయందు । ఏమిలేని జగములెల్ల ।
సందులేని అచలమందు । వింతగా దోచును యెఱుక॥
5- నివు ఎఱుకనంచు నెఱిగి । నీవె లోకమంచు నెఱిగి।
నివిగానె యాటలెఱిగి । భావమంచి భావముడుగు॥
6- ఆదిరాజు తిరుమలార్యుని । పాదామృత భృంగస్తుత
మల్లాది నాగభూషణు । బోధామృత పానిగమ్ము॥
7 మొక్కపాటి అచ్చమాంబ। మొక్కి మీకు దెలుపుచుండె
చక్కసి మార్గంబుగాంచి । పొక్కడి బ్రహ్మానందమందు

3.

ప. ఉన్నదే పరిపూర్ణము । ఉన్నదనే । దెన్నటికి సున్నానుడి।
అన్నని విన్నదిగాక ।ఉన్నదే పరిపూర్ణమంచు ।నిన్ను దెలిపే
గురుని జేరి। విన్న నీ సంశయముతీరు ఉన్నదే॥
1 బట్టబయలున్న దిరా। పుట్టి గిట్టదు। చుట్టువలె కదలాదురా॥
మొట్టమొదలు లేని యెఱుక । పుట్టి పేరుపెట్టుకొని । చిట్ట
చివరకు లేకపోవి । గుట్టు గురు డిటనుచు దెలిపెర॥

2 కొండమీదనుగుండురా।గుండునఁబుమూ।కండ్లు రెండున్నవిరా।
కండ్ల నడుమనున్న సన్న । గండిలో పండనుభవించితె। దండి।
గ ప్రజ్ఞాన మాయుండవై నీ వుండగలవు॥
3 చూపులో నీలమురా । నీలమున । దీపమున్నది చూడరా
దీపమందు నున్నకళను । తేపకు నీవనుచు దెలసితె ।
తాపములు కడద్రోసి నీవు। తత్వమసి వాక్యార్థమౌదువు॥
4 ధాత్రిలో గాత్రమురా । గాత్రమున చిత్ । జ్యోతి యున్నది
చూడరా ॥ నేత్రద్వారా మందు గురుని । సూత్రము నీవె
రిగినపుడె। పాత్రమౌదువు బ్రహ్మో। వాహామస్మి నిజమురా॥
5 పంచ భూతము లైదురా । ఎంచి చూచితె । పంచ వింశతి
యాయెరా॥ సంచిత ప్రారబ్ధముల ద్రుంచి చీకుల సాంబగురు।
డుంచితముగనయమూత్మ బ్రహ్మంచు శ్రుతివాక్యంబు దెల్పె
(ఇది నోరి రాజయ్య గారది.)

ఓం.

శ్రీయుత మల్లాది వెంకట నాగభూషణంగారు చేసిన

శ్యా మా స్త వ ం

క ॥ అమలంబు నందు బొంగియు। విమలంబౌ శక్తి యూచు
వివిధాకృతులై । భ్రమగొని భ్రమ పొందక, విశ్వముగా
జరియించుకున్న సంవిదశ్యామా ।
క ॥ అతిసామీప్యస్థలిని నెలతగ బురుషమూర్తిగా గోలది
దూరమునన్ । అతి దూరంబున రూపరహితముగ దోపించు
నో మహేశ్వరీ శ్యామా॥
క ॥ ‘ శి ’ యన చిచ్ఛక్తాయెను । ‘ అ ’ యన సర్వజ్ఞుడాయె ;

అన ' **మా** ' జీవుండా యెను, నూటమియే । శ్యా । **మా**
యెను, నీ నాట్యమాయె మర్మము శ్యామా॥

క॥ కోరినవారల కోరిక। నేరుపుగా దీర్చనెంచి నిఖిలమునందున్।
వారలకు వీలు గలిగెడు । దారుల బోడజూపి కాచు తరణీ
శ్యామా॥

క॥ గోటను గాలికి గాయము।వాటముగా దగిలియున్న బరికించి
యుదా। గోటను గోటని దీసెడు। నూటిగ దుష్టులను
దూల్చుజ్యోత్స్న శ్యామా॥

క॥ ముక్తిని గోరియు నత్యాసక్తిని రోసియును ఘోరసంసార
మునన్। శక్తి కొలందిని గొల్చెడి । భక్తుల రక్షించు
ముక్తిపదమా శ్యామా॥

క॥ నేనన నేమని తెలియగ। బూనిన విజ్ఞానికి గురుమూర్తిగ
నీవే । గానగ వచ్చియు నీవన। నేనన జ్ఞానంబటన్న
నిర్మల శ్యామా॥

క॥ నేనన నీవన నొకటే। యానని భావింపుచుండి యాత్మోప
రతిన్। మేనుల నాటకమాడెడ। యానందమయాత్మ దేవి
యమలా శ్యామా॥

క॥ నీనయనాబ్జాంబులలో। నానీలఘనా తరస్థమైన మెఱుపనన్।
మానితమగ్రేఖ జిలుకు। నీనిర్మలవీక్షణాల గణించెద శ్యామా॥

క॥ ఆమూలాత్మానుభవము । నామూలాగ్రంబు దెలిపి
యానందమతిన్। ప్రేమనువర్ణించెడియో। భామానందాత్మ
దేవి ప్రమదా శ్యామా॥

క॥ హృదయం బేకంబెనను। ముదమారగ నన్నుజూచిముకొ-

ను; ప్రేమన్ మొదలింటికోర్కెదీర్చుచు విదితజ్ఞానుభవమిచ్చు
విమలా శ్యామా॥

క॥ నీమదియందున డిందగ। నామది యానంద పరవశాత్మ
మెయయ్యె। ప్రేమానందంబా విమల। భామావందంబా
చెల్పవశమా శ్యామా॥

క॥ నిను బొడగానని చో మది। ఘనసంతాపంబుచేత గ్రాగుచు
నుండున్। నిను బొడగాంచినచో మది। ఘన బ్రహ్మానంద
వార్థిగానగు శ్యామా॥

క॥ పరులై గురుశిష్యులునై। ధర సోదర సోదరీవతంసములై ధీ
వరులై దంపతులై సుం। దరులై పురుషప్రకృతీ పథాత్మ
శ్యామా॥

క॥ రామంబై కృష్ణంబై। ప్రేమంబై ధీయయి సువివేకంబై శ్రీ
ధామంబై నీవై స్వామీమధితంబైన నీలమేఘశ్యామా।

క॥ శ్యామానామమె మంత్రము। శ్యామాహాసాసుచంద్రికానం
దంబా। శ్యామా వీక్షణె లక్ష్యము। శ్యామాకూటమియె
మోక్షసామ్రాజ్యంబా॥

తత్వము.

ప॥ గురుదేవా। గురుదేవా! గురుదేవా। నీ॥ చరణాబ్జము నే
ధరియించెద నాహృ। త్సరసీజమునందు। నా॥

1॥ దేహంబునవ్యా॥ మోహాము విడచీ। ఊహాపోహల। నడచీ।
ఊహాతీతంబా। హాంస్ నేనను। ఊహాధ్యానము। గడచీ॥

2॥ నేనూ నీవని। పూనిన నాయభి। మానము నొకచో డించీ॥
ధ్యానమేయె। మేనూ మరచితి। నేనే నీవని। ఎంచీ।

3॥ నారూపము మరి। నీరూపము నేకా। కారము గాను తలచీ।
కోరియు ప్రేమ। పూరిత నిరా। కారముగాను। నిలచీ॥

4॥ కలయందున నా। తలపందున వే। చలియించు జగములు।
నెరిగీ। కలియుగకల్మి। తెలియగజాలు। తెలివి గమకించి
మరిగీ॥

5॥ మీాటిసంశయము। వాటముగా గురు। కూటమి నూటీ। చేం
ఆటపాటలు। తోటి యానంద। ధాటిని ఎరుకను। మీాం॥

6॥ సల్లాపసరణిని। చల్లనిబోధలు। కొల్లగ దెల్పు। వీరా।సల్లలి
తాత్మ। మల్లాది భూషణు। యుల్లము యిత్తూ। ధీరా॥

7। ఇరువురమొకటైన। పరవశమై ధీ। సరసిజ మెగిరె। పాయా
అరమరవీడితి। పరిపూర్ణ నగితి। తిరుమలసద్గురు। రాయా।

8॥ ఇదె గురుశిష్య। పదవుల మర్మ మెదయందు నిల్పితి।
వయ్యా। సదయాంతరంగ। హృదయమర్పించెద మనిలయిా
నగోరితి। నయ్యా॥

మంగళహారతి.

ప। హారా తీ- తిరుమలరాయా। మంగా ళారాతీ గైకొనవే।
అచల గురురాయా॥

1। యోగియోగాంగ సం। యోగముతెలిగి సుగ్యోగిములని
మాను యోగిరాట్చంద్రా।

2 తారక సాంఖ్య సం। చార రహస్యముల। దూరము ముక్తి
కను। సార సారజ్ఞా॥

3। ఎందు జూచిన్ కోకట- చందమె సచ్చిదా। నందమును నిజా
నంద యోగీశా॥

4॥ కోమలహృదయులై। ప్రేమపూరితులై। శ్యామావిలాసంబు। గామించు మను దేవా ॥

5॥ పరిపూర్ణమెరుకల। ఎరిగించు ఎరుకెగుర పరిపూర్ణమే యను। గురుతో గురురాయ॥ ।

6॥ కల్ల యీ సర్వేశుని। ముల్లాది భూషణ। యుల్లము చెందుమ హోల్లాసరూప॥

ఉయ్యాలపాట

ప. ఓం నామశ్శివాయ। స్వానుభవసూత్రము మానక ఊగునే ఉయ్యాలా॥ ఆనందమయశివుడు జ్ఞానాత్మశ్యామతో। తానూగుచున్నాడె ।జంపాలా॥ తానెమ్మె లీనమా నుయ్యాలా ॥

1, శుద్ధతెలివిరూపై ।శూన్యమా మాయ। ప్రసిద్ధమై లోచెనె। యుయ్యాలా॥ నిద్దంపుకాంతులతో। నిజప్రకాశంబున। ముద్దులుగుల్కనే జంపాలా ॥హద్దులు వీడునే ఉయ్యాలా ॥

2. మూడురీతులపొంగి।మూడురంగులుపొంది।మూడుశక్తులాయె నుయ్యాలా॥ మూడుకోనలగూడి। జోడుబాయక తాను।ఆడుచు నున్నదే ।జంపాలా॥ వీడుచునున్నదే ఉయ్యాలా॥

3. మించిపొంగుచు వే। యంచులచక్రమ్మో। పంచభూతాలయ్యె నుయ్యాలా॥ పంచభూతాల లో।యంచులగూడి ప్రపంచము లయ్యెనె। జంపాలా॥ కించిత్తులాయెనే ఉయ్యాలా॥

4. ఇలజలాగ్నివాయువు। తెలమితో కొల్లాయె। సందిశల్పట్టితే ఉయ్యాలా॥ నులక యిరువదినాల్గు। మెలికలు తొట్టికి ।నిలిపిరి మనసుతో। జంపాలా॥ కలిపిరి మనసుతో నుయ్యాలా॥

5. పవలురాత్రులను స్తంభంబులను నిలిపి। బయలుదూలవేసి

రుయ్యాలా॥ పవనంబులను రెండు।పగ్గంబులుగ జేసి। పదిలముగ గట్టిరి। జంపాలా॥ వదులుగ గట్టిరి ।ఉయ్యాలా॥

6. ఆధార స్వాదిష్ట। మణిపూరకమలాలు। ఈదిక్కు పూజాలే ఉయ్యాలా। అనాహత విశుద్ధ। ఆజ్ఞేయకమలాలు। ఆదిక్కు పూజాలే। జంపాలా॥ లోదిక్కు పూజాలే ఉయ్యాలా॥

7. ఎఱుపు తెలుపు నలుపు। నీలంపురంగుల। పఱుపులే పరచిరి ఉయ్యాలా॥ ఇరుయొకటి యండాలా। మొరసి దిండ్లగ జేసి। ఇరు ప్రక్కలుంచిరి జంపాలా॥ చిరుప్రక్కనుంచిరి ఉయ్యాలా॥

8. పలు చిత్కళలతో। పదినూర్ల రేకుల। చిలుకల పందిరే ఉయ్యాలా॥ వెలుగుచు మధ్యలో। వేగుచుక్కొక్కటి। తిలకించు జగముల జంపాలా ॥ కులికించు జగముల ఉయ్యాలా॥

9. పైన ప్రేలుచున్న। తేనెతుట్టెనుండి। సొనలు కారెనే ఉయ్యాలా॥అనుచు జీవుండు। ధ్యాననిమగ్నుడై। ఆనందమయుడాయె। జాపాలా॥ లీనమై రహితమా ఉయ్యాలా॥

10 చూపులోనే చూపు। చూడంగ చూడంగ। రూపుల జ్యోతియే। ఉయ్యాలా॥ ప్రాపంచములు తన। లోపల వెలుపల। తోపించుచుండునే। జంపాలా॥ తోపించుచుండునే। ఉయ్యాలా॥

11 పంచ లీలాకస్య। లంచిత భక్తి నూగించుచునుండిరే ఉయ్యాలా॥ పంచీకరించి తామంచు మోచించి। పొంచుచుడిందిరే। జంపాలా॥ మించి లయించిరే ఉయ్యాలా॥

12 ఆతట్టు యీతట్టు। ఏతట్టు చూచిన। మూతలుమూగెనే ఉయ్యాలా॥ నూతిని గనిపెట్టి। ఈతలు వెయ్యంగ ఏతట్టు

లేదాయె। జంపాల ॥ సూత్రమే లేదాయె ఉయ్యాలా ॥
13 ఆచూపు ఈచూపు। ఏచూపు చూచిన। తాకాపుగా
నయ్యె। ఉయ్యాలా ॥ లోచూపు చూచుచు। ఆచూకి
తియ్యగా। తాకాపుగాపెయ్యె। జంపాలా॥ ఏకాపు లేదాయె
ఉయ్యాలా ॥
14 చేను కాపునుగూడ। లేనిచోటనుసంత। లీనమైపోయెనే
ఉయ్యాలా ॥ లేని యావార్తను। లీనమావార్తను। లేనిదే
చర్చించు। జంపాలా। లేనిదే లీనమా ఉయ్యాలా ॥
15 ఆదిరాజు ఓర్మిలార్యని దివ్య। పాదంబుతోడ। యుయ్యాలా॥
మోదాత్ముడౌ మల్లార్య భూషణుం। డాదియై లీనమా।
జంపాలా ॥ ఏదియు లేదాయె। ఉయ్యాలా ॥

తత్వములు.

ప॥ ఒంటిగనున్నాడే। సద్గురుమూర్తి। కంటిగా నున్నాడే॥ఒం॥
1 మనసును చేయగ మనస్సునాదున మగ్నత చెందాడే॥
2 కదలక మెదలక! జగత్తుఎల్లను। కాంతిలుచున్నాడే॥
3. పంచభావంబుల। పంచభూతంబుల। మించియు నున్నాడే॥
4. దశేంద్రియంబుల। దిశలమీరి పర। వశమై యున్నాడే।
5. కన్నులలోపల। కనకమయంబై। తిన్నగనున్నాడే॥
6. అల కర్పూరపువెలుగున వెలుగై। వెలుగుచున్నాడే॥
7. కోమారి మరిమున। పరశివానంద। స్వామై యున్నాడే॥
8. మల్లికార్జునగురు। మానుషై యడ్లపల్లిలో దాగాడే ॥
9. పంచవర్ణంబుల। పూలతోడ పూజించగవేరారే।
10.। సేమును మంగాని। రామారత్నము। భామాబైనాడే॥

మంగళహారతి.

ప॥ రహిత రహిత మంగళం । సర్వారాహిత్య మంగళం ॥

1 శ్రీకాంతునకు నుమాకాంతునకు । బృహద్వాశిష్ఠప్రవక్త వసిష్ఠునకును । శ్రీరామలక్ష్మణా శ్రీకృష్ణార్జునులకు వరలిన సద్గురు పరంపరకునూ ॥శ్రీ॥

2 శ్రీమించి వెలిగేటి శ్రీధరస్వాములకును రామదు శివరామా ప్రాయ గురువులకు త్యాగిసూ సీతరామస్వామికి సల । భాగవత శ్రీకృష్ణదాస గురుమూర్తి

4. ఆదిరాత్తిరుమల రాయాగ్రగణ్యులకు। మల్లాది నాగభూషణ గురుమూర్తికి । బోధస్వరూపు తాబోధకు లందఱకును । నేనాశిసూ క్షేమారాజస్వీచుస్వామి ॥రహితం(

సంపూర్ణము.